

# అత్తగారూ - అతిథులూ

భానుమతీ రామకృష్ణ

మా యింటికి కొంత గెస్టురూము కట్టించాలని మావారు చాలా ప్రయత్నం చేశారు...మా అత్తగారు ససేమిరా వద్దన్నారు...ఎందుకంటే ఆమె త్రికాలజ్ఞాని... తిరుపతి వెళ్ళివచ్చే బంధుకోటి మద్రాసు తొంగిచూసి పోతూంటారు...మామూలుగానే బంధువులొస్తే ఓ పూట వుండకుండా వెళ్ళరు...అలా వెళ్ళినా బావుండదు... ఓ పూటకైతే ఆ వచ్చినవాళ్ళను వంటింటి చావిట్లోనైనా వుంచి పంపించొచ్చు... ఎలాగో సర్దుకుంటారు బంధువులు గనక... యిక ప్రత్యేకంగా గది కట్టించి దానికి బాత్‌రూము వగైరా వసతులన్నీ కల్పిస్తే,



యిక వచ్చినవాళ్ళు ఓపట్టాన వెళ్తారా!—అసలెందుకెళ్ళాలి!—ఎక్కడుంటే ఏంలే అనుకుంటారు...పైగా మద్రాసాయె!... వచ్చినవాళ్ళు మద్రాసు నాలుగువేపులా చూసి వెళ్ళాలి గదా మరి!...గొప్పలకు పోయి ప్రత్యేకంగా గెస్టురూములు కట్టించిన సీతమ్మగారి కొడుకూ, మీనాక్షమ్మ అల్లుడూ, ప్రతిరోజూ తిరునాళ్ళకు మల్లే వచ్చే పోయే గెస్టులతో ఎంత బాధపడిపోతున్నారో మా అత్తగారు కండ్లారా చూసి తెలుసుకున్న సత్యం అది...

పోనీ గెస్టురూములనీ, గెస్టుశాలనీ, ప్రత్యేకంగా కట్టించినప్పుడు ఆ గెస్టులు మాత్రం వచ్చివుండి వెళ్తుంటే ఫర్వాలేదు... వాళ్ళ వూరికి వెళ్ళాక, వాళ్ళకు తెలిసినవాళ్ళెవరో మద్రాసు వస్తుంటే వాళ్ళకు లెటర్లిచ్చి పంపుతారాయె...మావాళ్ళింట్లో మంచి గెస్టు రూములున్నాయి...చాలాబాగా కట్టించారు.. మీరు వెళ్ళి అక్కడ వుండండి. కావాలంటే మీకు లెటరిస్తాము...అంటూ వాళ్ళకు చెప్పింది చాలక ఆ వచ్చే వాళ్ళకు కాస్త కారూగట్రా యిచ్చి మద్రాసంతా చూపించి, స్టుడియోలూ, సినిమాస్టార్లనూ చూపించి, అట్లాగే వీలుంటే వాళ్ళకు మహాబలిపురం కూడా కారిచ్చి పంపించి చూపించవలసిందిగా ఆ లెటర్లో వ్రాస్తారాయె.. యీ అవస్థలతోనే గదూ సీతమ్మావాళ్ళు చస్తున్నారు!...వాళ్ళ కార్లన్నీ వచ్చిపోయే గెస్టులకు తిరగడంతోనే డొక్కులైపోతున్నాయి... తీరా వాళ్ళు బయటికి వెళ్ళాలంటే కారుండదాయె...యీ విషయాలన్నీ స్వయంగా సీతమ్మ నోట విన్న మా అత్తగారికి బోధివృక్షం క్రింద బుద్ధుడికి కలిగినంత జ్ఞానోదయం కలిగి, జీవితంలో అలాంటిపొరపాటు చేయకూడదని తీర్మానించి, కనిపించిన వాళ్ళందరికీ కనికట్టుకుని సీతమ్మ కష్టాలు వినిపించి, ఆ కష్టాలకు కారణాలైన గెస్టురూములు కట్టించవద్దని ప్రచారం చెయ్యడం మొదలెట్టింది... మా వారికి గెస్టురూము లేకుండా యిల్లు కట్టించడం బొత్తిగా యిష్టంలేదు.. కాని వాళ్ళఅమ్మగారుండగా అలాంటి ఆధునిక పద్ధతుల్లో యిల్లు కట్టించడం జరగదని వూరుకున్నారు...

మాయిల్లు మొత్తం అయిదు గదులు... అవి గదులుగా కాకపోయినా పెద్ద పెద్ద హాల్సు అనుకోవచ్చు. మేడమీద రెండు గదులుపోగా, క్రిందిభాగంలో వెనకవేపు ఒక డైనింగ్ హాలూ, డ్రాయింగ్ హాలూ, దాన్ని అంటిపెట్టుకుని చిన్నగది. ఆ చిన్నగది బహుముఖద్వారాలు గలది ... గుంతకల్లు జంక్షన్‌లాగా దానికి విపరీతమైన రాకపోకల తాకిడి ఎక్కువ...ఆ చిన్నగది యింటికి ముందువేపే వున్నది. అంటే సింహద్వారం అనేది ఆరూముకే పెట్టించారు మా అత్తగారు...పిట్టకొంచం కూతఘనం అన్నట్లు రూము చిన్నది, సింహద్వారం చాలా పెద్దది.. అది పడమటివేపు సింహద్వారం కావడంవల్ల ఆ వాకిలి ఎప్పుడూ మూసేవుంచుతారు మా అత్తగారు...దక్షిణంవేపున్న వరండానుండే రాకపోకలు—సింహద్వారం ముందున్న పోర్టికోలో కారు దిగుతూనే వరండాలో ప్రవేశిస్తాం...అసలా చిన్నగదికి అంత పెద్ద సింహద్వారం అనవసరం...మా వారూ నేనూ వాకిలి అక్కడ ఒద్దంటే కావాలంటే అనుకుంటూ ఘర్షణపడ్డ సందర్భంలో మా అత్తగారు తీర్పుచెప్పి పెట్టించిన సింహద్వారం అది...

**ఆ సింహద్వారంనుంచే గృహప్రవేశంరోజు అన్నీ లోపలికి తోలించారు మా అత్తగారు.. మళ్ళీ ఆ తర్వాత దాన్ని తెరిచిన పాపాన పోలేదు...**

అసలు మా యిల్లు మావారూ, నేనూ, మా అత్తగారూ కలిసి చిన్నపిల్లలు కొట్టే పేతలతో చెరిపివేతలతో ఎక్కాలు వ్రాసినట్లు కట్టినయిల్లు ... మొత్తంమీద యిల్లు బాగున్నా, విడివిడిగా ఒక్కోగది ఒక్కో విధంగా వుంటుంది...ప్రతిరోజూ మావారు పణుగుతూండే విషయం అది...మా యిల్లు కట్టినతర్వాత చూచినవాళ్ళ వ్యాఖ్యానుబట్టి ఒక్కొళ్ళకు ఒక్కొక్క విధంగా కనిపిస్తుంటుంది మాయిల్లు...కొందరికి పెద్దకాలేజీ బిల్డింగల్లే, మరికొందరికి నర్సింగ్‌హోమల్లే, యింకా కొందరికి ఆఫీసు బిల్డింగల్లే, రకరకాలుగా కనిపించినా యిల్లులాగా కనిపించేది మా అత్తగారికిమాత్రమే...

యింటికి వేరుగా వెనకాలవున్న తులసి కోట, యింటి సింహద్వారం ముందున్న లక్ష్మి సిమెంట్ విగ్రహం, ఒకటి కొకటి ఎదురు బొదురుగా వున్నాయేగాని, సింహద్వారం బంధించడంతో వాళ్ళిద్దరికీ చూపుల్లేవు... మొత్తానికి వాళ్ళిద్దరికీమధ్య మా అత్తగారు వున్నారు గనక అటు తులశమ్మకు పూజలూ, యిటు లక్ష్మిదేవికి మాలలూ అందుతూనే వుంటాయి...

మా యింటికి బంధువులుగానీ, స్నేహితులుగానీ, తెలిసిన వాళ్ళుగానీ వస్తే ముందున్న ఒక్కగానొక్క సింహద్వారం గదిలోకి పెట్టే బేడాతోసహా వెళ్ళిపోతుంటారు అలవాటుగా... సాధారణంగా మా బంధుకోటికీ, మిత్రకోటికీ, అందరికీతెలుసు మా యింట్లో **ఆ ఒక్కరూముతప్ప వచ్చినవాళ్ళుండేందుకు వేరేచోటులేదని...**

ఆగదికి బహుముఖాలు ఎలా వున్నాయో దాని ఉపయోగాలుకూడా అంతే...అగది మా గెస్టురూము, నా మేకప్‌రూము, మా చెల్లెలు పిల్లలు చదువుకునే రూము, అప్పుడప్పుడూ యింట్లో పండుగలూ, పార్టీలూ వచ్చినప్పుడు భోజనాలకు హాల్లో కూర్చుంటారు గనక హాల్లో సోఫాలు కుర్చీలూ, డైనింగ్ హాల్లో వుండే టేబిలూ కుర్చీలూ అన్నీ ఆ చిన్న రూములోకి నెట్టేస్తారు...అలాంటప్పుడా గది గొప్ప గోడౌన్‌లా **కనిపిస్తుంది...**



నా మేకప్ టేబిలుపైన పెద్ద అద్దం గోడకు ఫిక్స్‌చేసివుంది...అద్దంచుట్టూ లైట్లు వుంటాయి, మేకప్ వేసుకోడానికి అనువుగా వుండేందుకు...నేను షూటింగ్‌కు వెళ్ళాలన్న రోజు తెల్లారుగట్ల మా అత్త గారు లేచి యింటికి వచ్చిన బంధువుల్ని, పిల్లా మేకతో సహా లేపి, యింకా నిద్ర మత్తు వదలక తూగుతూ లేచేవాళ్ళను వీరారంతా అట్లా బయటికి రండర్రా అది మేకప్ వేసుకోవాలె...అది షూటింగ్‌కు వెళ్ళాక మీరు లోపలికి ఒద్దురుగాని అంటూ వాళ్ళందర్నీ చెట్టుకొకళ్ళనూ, పుట్టకొకళ్ళనూ తోట్లోకి తరుముతారు... వాళ్ళకూ ఆ ఒక్కరూము తప్ప గత్యంతరంలేదని తెలుసు...పాపం నిద్రకండ్లతో లేచి తూగుతూ నడిచేవాళ్ళను చూసి నాకు జాలివేసేది...పోనీండత్త వాళ్ళను ఒకవైపు వుండిపోనివ్వండి అన్నాను ఒకసారి మా అత్తగారు ఒద్దంటున్నా వినకుండా...నేను లైట్లువేసి మేకప్ వేసుకోడం చూచి, వచ్చిన బంధుకోటి పిల్లలూ, తల్లులూ నాచుట్టూ చేరారు...పిల్లలు నా మేకప్ సామాన్లు, బ్రెష్‌లూ లాగి వాట్లో పెట్టుకోడం, పౌడరూ, పేడూ, అద్దం, అన్నీ కింద వడే

**య్యాసం మొదలెట్టారు...వాళ్ళ తల్లులు** ముద్దుగా తప్పు అంటూ వాళ్ళను దండిస్తున్నట్లు నటిస్తూ ఆ పౌడరూ, లిప్‌స్టిక్కూ ఎక్కడ కొన్నావని నన్ను అడుగుతూ, వాటిని పరీక్షించడం మొదలెట్టారు...మా అత్తగారురాక తప్పలేదు... అద్దంలో అంతమంది కనిపించడం, పిల్లలగోలా, అన్నీ కలిసి నా మేకప్ ఛండాలం జేశాయి...మా అత్తగారన్నారు... 'నే చెప్పానుగదే! వాళ్ళందర్నీ చుట్టూవుంచితే కొత్వాల్‌చావడల్లే వస్తువు లన్నీ ఎదబెడతారనీ అంటూ కైకేయి సీతాలక్ష్మణ సమేతంగా రాముణ్ణి అడవులకు పంపించినట్లు వాళ్ళందర్నీ తోట్లోకి తోలేసింది...యిక మా చెల్లెలు పిల్లల చదువు కూడా అగదిలోనే...గట్టిగా పాఠాలు చదువుతూంటారు. పరీక్షల టైమైతే మరీ కష్టం...మా చెల్లెలు కూతురు చిట్టికి చదువంటే చాలా అయిష్టత...పలకను గొంగళి పురుగల్లే చూస్తుంది...దానికొక ప్రైవేటు టీచర్ను ఏర్పాటుచేశాము చదువంటే శ్రద్ధలేదుగదా అని...ఆ టీచరు పాపం చాలామంచిది, ఓర్పుగలది ... రోజంతా స్కూల్లోపనిచేసి సాయంకాలం చిట్టికి పాఠం చెప్పడానికి వస్తుంది కాళ్ళీడ్చుకుంటూ — టీచరు రాగానే ఆడుకుంటూ, నవ్వుతున్న చిట్టిముఖం స్విచ్ ఆఫ్‌చేసినట్లు ముడుచుకుపోతుంది...ఆ టీచరుకూడా దాని తత్వం తెలుసుకుని వస్తూనే దాన్ని చదువుకోమని బాధపెట్టేబదులు, దువ్వెన తీసుకురమ్మని చిట్టిని కూర్చోబెట్టి తల శుభ్రంగా దువ్వి ఒకటో రెండోపేలుంటే అనితీసేసి చక్కగా జడవేసేది.. పూలంటే చిట్టికి ప్రాణం...



తలదువ్వేసరికి పూలుకోసి జడకి పెట్టేది... టీచరు ఆపూలుకూడా కట్టి తల్లో పెట్టేది. దీనికంతా ఒకగంట పట్టేది ... మిగతా అర గంటలో పలకవెదకడంతో పదినిమిషాలు తీసు

# అత్తగారూ...


కునేది — బలపం మరో అయిదునిమిషాలు... తర్వాత అతికష్టంమీద టీచరు కెదురుగా కూర్చుండేది చిట్టి ... ఏరోజు పాఠం ఆరోజు మర్చిపోయే చిట్టికి ప్రతిరోజూ చెప్పిందే చెప్పడం టీచరుకు అలవాటు... పాఠం మొదలెట్టేముందు తనకెన్ని తలలు అని అడిగేది టీచరు...మొదట మొదట్లో 'నాలుగు' అనేది చిట్టి...తర్వాత 'రెండు' అంటూ వచ్చింది ... నాలుగునెలల తర్వాత ఒకే తల అంటం నేర్చుకుంది ... మనిషి నోట్లో ఎన్ని పళ్ళుంటాయమ్మా అని అడిగితే 'అయిదు' అనేది చిట్టి తడుము కోకుండా ... చిట్టి చిన్నతమ్ముడు ఫక్కున నవ్వి నానమ్మ నోట్లోకాదే...మనిషి నోట్లో పళ్ళు...టీచరు అడిగేది ... అని గేలిచేసే వాడు...వాడు అఘాయిత్యుడు ... యింటినిండా




బంధువులుండేప్పుడు టీచర్నీ చిట్టినీ ఏ చెట్టుకిందికో తరిమేసేది మా అత్త గారు...వర్షం పడుతూంటే మాత్రం వంటింట్లో చదువుకునేవాళ్ళు—మా యిల్లు తోటలో వుండడంవల్ల వర్షాకాలంలో కప్పల బాధ ఎక్కువగా వుంటుంది...యిల్లు ఎత్తులో కట్టనందువల్ల నేరుగా హాల్లోకి

వచ్చేస్తుంటాయి కప్పలు...అయితే అందులో కొన్ని ఒకే లాంగ్‌జంప్‌చేసి సోఫాల్లో వచ్చి కూలబడేవి...కొన్ని సోఫాల క్రింద, కుర్చీలక్రింద మరికొన్ని బల్లలక్రింద తలుపుల వెనకమూలల్లో స్థిరనివాసము ఏర్పరచుకున్నాయి...యిక మా రెస్టురూము నిండా కప్పలుండేవి...వాటితోపాటు బంధువులూ, గెస్టులూ రైళ్ళల్లోంచి మోసు కొచ్చిన నల్లులూ, మా చిట్టి తల్లో పేలూ, ఎప్పుడూ గోడవునులాగా బల్లలూ కుర్చీలూ ఆ గదిలోకి తోసి పడెయ్యడంవల్ల వాటికింద చేరిన బొద్దింకలూ, సాలెపురుగులూ వాటిని వేటాడే బల్లులూ మధ్య మధ్య రెండు ఎలుకలూ తిరుగుతుండేవి అతిథులకు అల జడి కలిగిస్తూ...వీటన్నిటివీదా ఒకపంది కొక్కు తిరుగుతుండేది ఎవరికీ దొర క్కుండా...దాన్ని పట్టడానికి మా అత్త గారు అనేక ఎన్నుగడలు పన్నారు...బోను పెట్టి లాభంలేదని దాన్ని చంపించేందుకు ప్రయత్నించారు ... కాని పందికొక్కును చంపితే ఉబ్బసం వస్తుందని ఎవరో చెప్పారు...దాంతో పందికొక్కు విషయం పట్టించుకోడం మానేశారు మా అత్త గారు...

ఆమధ్య ఒకసారి యింటినిండా బంధువు లొచ్చారు అన్నివూళ్ళనుంచీ, మా ఆడబిడ్డ చిన్నకొడుకు పెళ్ళికి.. అదేసమయంలోమద్రా సులో చాలామంది బంధువుల యిండ్లల్లో గూడా పెండ్లిళ్ళు వచ్చాయి ఒకేసారి ... మా యిల్లంతా కిటకిటలాడిపోయింది బంధువులందరితోనూ ... ముందు నేనున్న రూము నిండుగర్భిణిలా కనిపించింది...ఆ రూమంతా పసిబిడ్డలు, వాళ్ళతల్లులూ,




రస్టన్
హారిజాంటల్ ఇంజన్లు
- ఖర్చు తక్కువమైనవి
- మన్నికైనవి
- నమ్మకమైనవి
- సులభమైనవి





3 వెలలు ఉచిత బహుమతి

శ్రీలక్ష్మి అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ సరికొత్త ఆకర్షణీయ వెస్టైన నమూనాలలోను రంగులలోను యీ ఋతువుకు తగినట్లు కావచ్చు గల పెంపు వైజాంలో మాత్రమే లభిచును 1 కిలక్స్—చీరెరు. 11 రు; 2 రు. 20 రు; 3 కి రు. 28 రు; 4 రు 36/— రెండు లేక అంతకు పైచీరలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్సిల్ ద్వారా పంపెదము.



ARVIND AGENCIES (APW-22)
P B 1408 Delhi-6.

దీపావళికి ఉచిత బహుమతి

ప్రఖ్యాత కాశ్మీర్ శాల్వలు - ద్యాండర్లు పెట్టా, అద్భుత వెన్నెపడి రంగులలో 1 కి రు. 8, 2 కి రు 15, 3 కి రు. 21. డీలక్స్ రకం రు. 12, 2 కి రు 22, 3 కి రు 31/-, 4 కి రు 40/- 4 మరిక. 2 శాల్వలు ఆర్డరు ఇచ్చువారికి సిల్కు బ్లౌజు/లేడి పర్సు ఉచితంగా పంపబడును స్టాకు పరిమితం





MAHALAXMI (SHAWLS 27)
G B ROAD, DELHI-6

ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారమగునది లోధ్ర

60 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది



కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14


ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ. సికిందరాబాదు మధురం.
అనకాపల్లి. తెంగుటూరు

# అత్తగారూ....

మునలివాండ్లూ, బీరువాలూ, కుర్చీలూ, బల్లలూ వగైరాలతో నిండిపోయింది ... మిగతా బంధువులందరూ హాల్లో సర్దుకున్నారు. చాలావరకు ... డైనింగ్‌హాలంతా పెండ్లి సామాన్లతో నిండిపోయింది ... హాల్లో అంతా కూర్చుని భోంచేయాలి గనక అక్కడుండే ఫర్నిచర్ గూడా ముందు రూములోకే తోశారు...ఎలాగో ఆ కుర్చీలకిందా, బల్లలకిందా బీరువాలమధ్య పసిబిడ్డల్తో అవస్థపడుతున్న బంధువులకు, యింకా రైలు దిగివచ్చే బంధువుల్ని చూసి భయం వేసింది ... ఏంజేస్తారు! ఎలాగో సర్దుకోండర్రా! ఒకరోజా రెండురోజులేగా! అంటూ మా అత్తగారంటూంటే బిడ్డల్ని కుర్చీలకిందికితోసి పడుకోబెడుతూ వాళ్ల యింకా ఒదిగి కూర్చోడానికి ప్రయత్నించారు...కుర్చీలు కాస్త వదిల్తే కింద పడుకున్న బిడ్డలగతి ఏమవుతుందో నన్నంత భయంగావుండేది ... భోజనాలు చేయడానికి హాల్లో చోటుచాలక చిన్నపిల్లలూ, బిడ్డతల్లులూ ముసలివాళ్లూ ఆ రూములోనే కూర్చుండేవాళ్లూ భోజనాలకు.. ఒకసారి వంటమనిషి వడ్డిస్తూ, నేతిచుక్కమీద కాలుజారి ఎవరి విస్తట్లోనో పడ్డాడు ... మన్నుగావుండే 'మొసైక్‌ఫ్లోర్'మీద పిల్లలు నీళ్ల లోటాలు దొర్లించుకుని ఆ నీళ్ల మడుగుల్లో వాళ్లే జారిపడి ఏడుస్తుంటారు...

యిక పక్కనే వున్న బాత్‌రూము సంగతి చెప్పక్కర్లేదు— ఆ బాత్‌రూము మేడమెట్లకిందకట్టడంవల్ల ఎత్తు తక్కువగా వుంటుంది ఓవైపు...పొడవుపాటి మనుషులు చూసుకోకుండా తొందరపడి కెళితే టక్కున తలకు మొట్టికాయి తగుల్తుంది—

పగలంతా ఎండకాచి ఉక్కపోయడం మొదలెట్టింది...ముందు రూములో ఫేన్ కూడా మా అత్తగారు వేయించనివ్వలేదు గెస్టులేగదా వుంటూంటారని. కావాలన్నప్పుడు టేబిల్ ఫేన్ పెట్టుకోవాల్సిందే... పెళ్లి సమయం గనక ఆ ఫేన్ యిస్తే యిక 'ఆఫ్' చేయరని తీసి లోపల పెట్టించారు మా అత్తగారు. సాయంకాలానికి నెమ్మదిగా ఉరుములు మెరుపుల్తో వర్షం ఆరంభం అయింది...హాల్లో పిండిముగ్గులూ, రంగవల్లులూ వేయాలంటూ మా అత్తగారు హాల్లో వుండేవాళ్లను గూడా ముందు రూములోకి తోసేశారు ... బయట వర్షం పడుతోంది గనక అలా తోటలోకి వెళ్లడమన్నా వీల్లేదు...విధిలేక అడ్డమగా ఒకర్నొకరు తోసుకుంటూ వెళ్లి పిటీబస్సుల్లో



లాగా అంగుళం చోటులేని ఆ గదిలో ఒంటికాలు మీద నిలబడ్డారు...ఆ గదికి కిటికీలులేవు వాకిళ్లు తప్ప ... ఆ వాకిళ్లన్నీ బంధించి వుండడంతో లోపల వుండే మనుషుల వేడికి గదిలో ఆవిరిపుట్టుకొచ్చింది... వాకిళ్లు తీయడానికీ లేదు ... అలా తీస్తే బంధువుల సామాన్లన్నీ బజార్లో వుంటాయి.. గాలిలేక అప్పటికే గదిలో సాతిక మంది వుడుకుతుంటే పైన పాతిక మంది హాల్లో నుంచి రావడంతో లోపల పిల్లలు వూపిరాడక అవస్థపడుతూ ఎవరో బయటికి రాబోయారు గదిలో నుంచి ... మా అత్తగారు తక్షణం వాళ్లను లోపలకు తోసేశారు ముగ్గులు తొక్కేస్తారంటూ ... అప్పుడే రెండు టాక్సీల్లో మరి కొందరు బంధువులు... 'రండి, రండి' అంటూ మా అత్తగారు వాళ్లకు స్వాగతం చెబుతూ గెస్టు రూము చూపించారు... ముగులు తొక్క

ఖుంగా వెళ్లమని చెబుతూ ... నాలుగు ట్రంకు పెట్టెల్తో దిగిన ఆ బంధువులు అలవాటు ప్రకారం రూములోకి వెళ్లారు... వాళ్లింకా పూర్తిగా రూము లోపలికి వెళ్లక ముందే తలుపులేసి బయట గడియ బెట్టారు ముగ్గుల కోసం ... సడన్‌గా కరెంట్‌బోయి లైట్లారిపోయాయి... మరు క్షణం రూములో నుంచి కెవ్వున పసిబిడ్డ కేక వినిపించింది... దాని వెనకే 'చచ్చాను బాబోయ్' అంటూ యింకోళ్లరిచారు, 'అమ్మో నా చెయ్యి విరిగింది' అంటూ ఒకావిడ గట్టిగా అరిచింది పిల్లాజెల్లా కేర్ కేర్ మంటూ ఏడుపులూ పెడబొబ్బలూ ఆ కలకత్తా చీకటి గదిలోంచి దరాను కొచ్చాయి...మా అత్తగారు తలుపు తీయకుండానే ఏమిట్రా ఏం జరిగిందీ, ఏమిటా కేకలూ?...అంటూ బయట్నుంచే అరిచారు చీకట్లోకి...

'బాబోయ్ లోపల చచ్చిపోతున్నాం ... తలుపు తియ్యండి మీకు పుణ్యం వుంటుంది' అంటూ ఆడవాళ్ల ఆర్తనాదం, తలుపులు బాదడం వినిపించాయి.

'అమ్మా' అంటూ మా వారు అప్పుడే బయట్నుంచి వచ్చి కేకేశారు...మరుక్షణం లైట్లు వెలిగాయి... మా వారు పరుగెత్తుకొచ్చి గెస్టు రూము తలుపు గడితీసేశారు.. ఆక్షణం వందమైళ్ల స్పీడ్‌లో, లోపలున్న బంధువులంతా వచ్చి మా అత్తగారు కష్టపడి వేయించిన ముగ్గుల మీద పడ్డారు.. అందులో కొందరికి మైకం వచ్చి పడిపోయారు... మా వారు వాళ్లమ్మగార్ని చాలా కోప్పడ్డారు... తన చేతిలో వున్న పత్రిక చూపుతూ 'చూడమ్మా మీ వెంకన్న ఏం చేశాడో!... నువ్వూ అదే పని చేశావ్ యిప్పుడు... తిరుపతి కొండమీద 'క్యూ'లో పదిహేడుమంది చనిపోయారట... నువ్వు వీళ్లందర్నీ గూడా అలాగే'... అని మా వారు అంటూండగానే 'అబ్బబ్బ! ఏం మాటల్రా అవి పెళ్లింట్లో' ... 'ఎంత ఘోరం! ఎంత ఘోరం! ... ఏదో పెద్ద అపచారం జరిగింది ... వెంకన్నకు కోపం వచ్చింది...'

'వెంకన్న కోపం సంగతి అట్లావుంచు... ముందు నువ్వు యింతమంది మనుష్యుల్ని ఈ విధంగా ఒకేరూములోవేసి చంపుతున్నావే! విన్నేమనాలి ... గెస్టురూము కట్టిద్దామంటే ఒద్దంటివి ... యిట్లా యింతమందిని ఒకేరూములో వేసివుంచావని తెలిస్తే పోలీసులొచ్చి నీమీదకూడా కేసు పెడతారమ్మా! ... అని మావారంటూంటే మా అత్తగారు గుండెలు బాదుకుంటూ 'ఓయమ్మ! పోలీసులే! ... ఓయి నాయనోయ్ యిదేమిట్రోయ్...పుణ్యానికిపోతే పాపం ఎదురొచ్చిందట ... పోలీసులూ రావద్దు పాడూ రావద్దు ... వాళ్లందర్నీ ఎక్కడైనా విడిది చూసి పంపిద్దాం ఓపూటకు ... యీ పెళ్లయ్యాక పియిష్టం...వెంటనే చుట్టాల గదులు కట్టించు ... యిక నేను ఒద్దంటే ఒట్టు' ... అన్నారు పోలీసులంటే భయపడి మా అత్తగారు గాభరాపడిపోతూ...

'ఆ! ... అది ... దేవుడందరికీ ఒకానొక సమయంలో కనువిప్పు కలగజేయడానికే యిలాంటివి... చేస్తూంటాడు...' అంటూ మావారు పెళ్లికొచ్చిన బంధువులందరికీ విశాలమైన విడిది ఏర్పాటుచేశారు కొద్దిదూరంలో — మొన్నీమధ్యే మా అత్తగారు చెప్పిన చుట్టాల గదులు (గెస్టురూమ్సు) కట్టించడం మొదలెట్టారు యింటి వెనక వేపు మావారు... ●

